


విశాఖ

# సంస్కృతి

తెలుగు మాసపత్రిక

ఏప్రిల్ 2014

వెల రూ. 20/-




- మనుషుల భయం
- తెలుగు భాషకు ఎన్నెన్ని హొయలో
- రాయగడ అందాలవాడ
- యమున



RNI No. APTEL/2012/42810 POSTAL REGISTERED No. VSP-189/2013-2015

# విశాఖ సంస్కృతి

## తెలుగు మాసపత్రిక

సంపుటి : 2 సంచిక : 9 పేజీలు : 56 వెల : రూ. 20/-

డోర్ నెం. 53-20-16/2, చైతన్యనగర్, మద్దిలపాలెం, విశాఖపట్నం - 13
ఫోన్ నెం. 9603076777, Email : visakhasamskruthi2012@gmail.com

కథాచిత్రాలు : బాలి

## విషయ సూచిక


| | |
|---|---|
| యువ ఓటర్లు | 5 |
| ఢిల్లీ పీఠంపై థర్డ్ ఫ్రంట్ | 8 |
| శ్రీ రామాయణం | 10 |
| కీర్తన ఐపిఎస్ | 13 |
| మనుషుల భయం | 15 |
| ఆసరా | 18 |
| కనకారావు కాంప్లిమెంటరీ | 11 |
| సైకాలజి | 21 |
| రామభద్రుని రమ్యచరిత | 26 |
| శ్రీరామనవమి | 29 |
| తెలుగుభాషకు ఎన్నెన్ని హొయలో | 32 |
| వినోదవల్లరి | 34 |
| ఈ జీవితం నీది | 36 |
| అపూర్వ కలయిక | 40 |
| మూమెంట్స్ | 42 |
| ఆరోగ్యం | 44 |
| రాయగడ అందాలవాడ | 47 |
| నదీ ప్రస్థానం | 51 |
| కమనీయమైన కళ | 54 |
| ఆధునిక మహిళ | 56 |

# ఓటు హక్కుతో సత్తా చాటుదాం


శిరేల సన్యాసిరావు,
ఎడిటర్

ప్రజాస్వామ్యదేశంలో ఓటు హక్కు అనేది ఒక బలమైన ఆయుధం. ఓటు హక్కును సక్రమంగా వినియోగించడం ద్వారా మన సత్తా ఏమిటో తెలియజేద్దాం. డబ్బు ఉందన్న అహకారంతో ప్రజల్ని చులకనగా చూసే రాజకీయపార్టీలకు, నేతలకు మన తడఖా చూపిద్దాం. మద్యం పంచడం ద్వారా, డబ్బు ఖర్చు పెట్టడం ద్వారా రాజకీయాల్ని శాసించవచ్చు అనే అహంకారపూరిత నేతలను మనం ఇంటికి పంపించడానికి ఇదే సరైన సమయం. ఇప్పుడు మనం తీసుకునే నిర్ణయం పైనే మన భవిష్యత్తు ఆధారపడి ఉంది. మనం ఓటు హక్కును సక్రమంగా వినియోగించకోని పక్షంలో మనకే నష్టం. గడచిన ఆరున్నర దశాబ్దాల కాలంలో మనం చాలామంది రాజకీయ నాయకులను చూశాం. వాళ్లు ఎన్నికల సమయంలో వాగ్దానాలు చేయడం, వాటిని మనం గుడ్డిగా నమ్మడం, ఎన్నికైన తర్వాత వాళ్లు వాటిని విస్మరించడం. ఇది ప్రతీ ఐదేళ్లకు జరుగుతున్న తంతు. కాని ఈసారి అలా జరగకుండా చేద్దాం. మాటలతో ప్రజలను మభ్య పెట్టే పార్టీలకు, నేతలకు మన సత్తా ఏమిటో తెలియజేద్దాం. కల్లబొల్లి మాటలతో కబుర్లు చెప్పే నేతలను ఇంటికి పంపిద్దాం. ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న నేతలను ఎన్నుకుందాం. అందుకు మన చేతిలో ఉన్న ఏకైక ఆయుధం ఓటు హక్కు.

మనం ఒక్కరం ఓటు వేయకపోతే ఏం జరిగిపోదు. ఏదీ ఆగిపోదు. జరగాల్సింది ఎలాగైనా జరుగుతుంది అని కొంతమంది అనుకుంటారు. అందరితో పాటు క్యూలో నిల్చొని ఓటు వేయడానికి మరికొందరు ఇష్టపడరు. ఈ తరహా ప్రజలు ఎప్పుడూ ఓటింగ్‌లో పాల్గొనరు. ఓటు హక్కు వినియోగించుకోరు. ఇటువంటి ప్రజల కారణంగా అవకాశవాద రాజకీయ నాయకులు ఎన్నికల్లో నెగ్గుతున్నారు. ఈవిధంగా గద్దె ఎక్కి ఐదేళ్ల పాటు అధికారం చెలాయిస్తున్నారు. ఈ తరహా నేతలు ప్రజలను, ప్రజా సమస్యలను పట్టించుకోరు. ఎన్నికల తర్వాత మనం ఇటువంటి నేతలను తిట్టుకుంటూ మరో ఐదేళ్ల కాలం గడిపేస్తాం. మనం ఓటు హక్కు సక్రమంగా వినియోగించుకోకపోవడం వల్ల ఎటువంటి అజెండా లేని రాజకీయ నాయకులు ఎన్నికవుతున్నారు. పాలకులుగా ఎన్నికై మన నెత్తి మీద కూర్చుంటారు. అధికార బలంతో, ధనబలంతో ప్రభుత్వ యంత్రాంగాన్ని శాసిస్తుంటారు. తమకు ఆర్థికంగా లబ్ధి చేకూర్చే పనులు చేయమని ప్రభుత్వ అధికారులపై ఒత్తిడి తీసుకువస్తారు. ఇటువంటి అవకాశవాద నేతలను, సంఘటనలు మనం చూస్తునే ఉన్నాం. ఇంకా మనం ఇటువంటి నేతలనే ఎన్నుకుందామా... మన బతుకులు గాలికి వదిలేసి, వారి పబ్బం గడుపుకున్న నేతలకు ఇప్పుడైనా బుద్ధి చెప్పుమా. మనలో చైతన్యం రావాల్సిన సమయం ఆసన్నమైంది. అందుకు ఈ సార్వత్రిక ఎన్నికలే నాంది కావాలి. అందరం ఓటింగ్‌లో పాల్గొందాం. ఓటు హక్కును వినియోగించుదాం... మన సత్తా ఏమిటో చూపిద్దాం...



ఈ ఎన్నికల్లో
ప్రభావం చూపనున్న

# యువ ఓటర్లు

## సీమాంధ్రలో వీరి సంఖ్య 22 లక్షల పైచిలుకే



బి. రవి
సీనియర్ జర్నలిస్ట్
9985547700

సార్వత్రిక ఎన్నికల్లో ఈసారి యువ ఓటర్ల ప్రభావం ఏ మేరకు ఉండనున్నదనే అంశంపై ఇప్పుడు అన్ని రాజకీయ పార్టీలు దృష్టి సారిస్తూ , ప్రభావం ఉంటే వారిని ఆకట్టుకోవడానికి ఏం చేయాలా అని పరిశీలనలు చేపట్టాయి. ఇందుకు ఒక్కో పార్టీ వివిధ మార్గాలు అన్వేషిస్తూ అందుకు తగిన వ్యూహాలు రచిస్తున్నాయి. యువతలో ఎన్నికలపై చైతన్యం పెరుగుతుండటం, ఓటరుగా నమోదు కావడానికి చూపుతున్న ఆసక్తి చూస్తే ఈ సారి వీరి ప్రభావం రాజకీయ పార్టీలపై అంతో ఇంతో ప్రభావితం తథ్యం



ఎన్నికల కమిషన్‌తో పాటు మీడియా కూడా ఓటరు నమోదుకు చైతన్య కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టడం వల్ల యువ ఓటర్లు పెరుగుతున్నారు. ఏ యేటికాయేడు ఈ సంఖ్య పెరుగుతున్నా గడిచిన ఐదేళ్లలోనే ఈ సంఖ్య చెప్పుకోదగిన రీతిలో పెరిగిందని లెక్కలు చెపుతున్నాయి. 2009 నాటికంటే 2014 మేనెలలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికలకు అవిభక్త ఆంధ్రప్రదేశ్‌లో 78 లక్షల ఓటర్లు కొత్తగా నమోదు కాగా అందులో 36 లక్షల మంది యువ ఓటర్లు. వీరంతా 18 ఏళ్లు నిండి తొలిసారిగా ఓటు హక్కు పొందిన వారే. ఈ లెక్కలు కూడా 2013 నవంబర్ నాటికి ఖరారు చేసినవి. తర్వాత కూడా ఆనెలలోనూ, ఆ తర్వాత 2014 మార్చి 9 న ఒకసారి ఓటరు నమోదుకు అవకాశం కల్పించారు. ఇంకా నమోదుకు అవకాశం కొనసాగిస్తున్నట్లు ఎన్నికల కమిషన్ చెపుతోంది. ఎన్నికల నోటిఫికేషన్ జారీకి ముందు వరకు నమోదు కొనసాగించాలని సంబంధిత అధికారవర్గాలకు ఆదేశాలు ఇచ్చింది కూడా. కొత్తగా నమోదు అవుతున్నవారికి ఓటరు కార్డులు ఎప్పటికి జారీ అవుతాయి, వారి పేర్లన్నీ ఓటరు జాబితాలో నమోదు అవుతాయా అన్నది అనుమానాలకు తావిచ్చే అంశమే అయినా.. వీలైనంతవరకు నమోదు, జాబితాల తయారీ పక్కాగానే ఉంటుందని రాష్ట్ర ఎన్నికల కమిషన్ పదేపదే చెపుతోంది. అయితే ఆచరణలో మాత్రం అంత పకడ్బందీ కార్యాచరణ కన్పించడం లేదు.

ఇప్పటిదాకా ఉన్న జాబితా లెక్కలననుసరించే చూస్తే అవిభజన రాష్ట్రంలో యువ ఓటర్ల నమోదు 36 లక్షలు. ఈనెలలో జరిగిన నమోదు, తర్వాత కూడా జరుగుతున్న నమోదుతో ఈ సంఖ్య మరి కొంత పెరిగే అవకాశాలు లేకపోలేదు. మార్చి 9న కల్పించిన అవకాశంలో యువ ఓటర్లు చెప్పుకోదగిన సంఖ్యలోనే నమోదు చేసుకున్నట్లు గణాంకాలు చెపుతున్నాయని ఒక అధికారి పేర్కొన్నారు. ఇంకా జిల్లాల వారీ లెక్కలు సమగ్రంగా తయారీ కాకపోయినా ఒక అంచనా ప్రకారం 13 జిల్లాల సీమాంధ్రలో యువ ఓటర్ల సంఖ్య 22 లక్షల పై మాటే అని అధికార వర్గాలు చెపుతున్నాయి. తుది జాబితా ఖరరారైనాటికి ఈ సంఖ్య గణనీయంగా కాకపోయినా, కొంత పెరుగుదలైతే మాత్రం ఉంటుంది. సీమాంధ్ర 13 జిల్లాల్లో

రాజకీయ పార్టీల పోరు ముందెన్నడూ లేని విధంగా ఉత్కంఠను రేపుతోంది. రాష్ట్ర విభజన ప్రహసనంలో ప్రతి రాజకీయపార్టీ తన వంతు డ్రామాను రక్తి కట్టించాయన్నది ప్రజలు ఆలస్యంగా గుర్తించారు. ప్రతి పార్టీ, నాయకుడు తమను అంతో ఇంతో వారికి సాధ్యమైన రీతిలో మభ్య పెట్టారన్నది తెలుసుకున్న ప్రజలు ఇప్పుడు రాజకీయ పార్టీలపై నైరాశ్యం పెంచుకొని స్తబ్ధతగా ఉన్నారు. అయితే వారిలో చైతన్యానికి మాత్రంకొదవ లేదు. ఎన్నికలు వస్తున్నాయి కదా, అప్పుడు చూపుతాం మన సత్తా అని ఓపికతో ఎదురుచూస్తున్నారు.అందుకే ఇప్పుడు ప్రచారాలకు వస్తున్న నాయకుల, పార్టీల సభలకు తీసుకువస్తే వస్తున్నారు, తర్వాత ఎటూ మా చేతనైంది చేద్దాం కదా అని .. వారు చెప్పేదంతా వినీ వినట్లు నటిస్తూ మీకే కాదు మాకూ నటన వచ్చు అనేలా వ్యవహరిస్తున్నారు. ఇలాంటి నేపథ్యంలో యువ ఓటర్లు తమకు తొలిసారిగా అందివచ్చిన ఓటు ఆయుధాన్ని సరిగా వినియోగించుకోవాలని ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు.

సీమాంధ్రలో చూస్తే ఇప్పటికి అందుబాటులో ఉన్న లెక్కల ఆధారంగా.. ప్రతి నియోజకవర్గంలో సగటున 10 నుంచి 13 వేల మంది కొత్త యువ ఓటర్లు ఉన్నట్లు ఒక అంచనా. గ్రామీణ ప్రాంత నియోజకవర్గాల్లో ఈ సంఖ్య కొంచెం అటుఇటుగా ఉన్నా , పట్టణ, నగర ప్రాంతాల నియోజకవర్గాల్లో మాత్రం ఈ సంఖ్య ఎక్కువే



ఉంటుంది.ఎన్నికల కమిషన్ ఈసారి సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రానిక్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ ( స్వీప్ ) కార్యక్రమం చేపట్టి జిల్లాల్లో ఓటర్ల నమోదు, పోలింగ్‌లో ఓటర్లు అంతా పాల్గొనేలా చూసేలా శతవిధాల ప్రయత్నాలు చేస్తోంది. ఓటరుగా నమోదు కావడం ఒక ఎత్తు అయితే వారందర్నీ పోలింగ్‌లో పాల్గొనేలా చూడాలని నిరంతరం వీడియో కాన్ఫరెన్సులు చేపడుతూ కలెక్టర్లను అప్రమత్తం చేస్తోంది. ఇప్పటిదాకా దేశంలో త్రిపురలో జరిగిన ఎన్నికల్లో 93.5 శాతం పోలింగ్ జరిగింది. ఇంతలా కాకపోయినా రాష్ట్రంలో ప్రతిజిల్లాలో 85 నుంచి 90 శాతం దాకా పోలింగ్ జరిగేలా చూడాలని ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. పట్టణ ప్రాంతాలు, గిరిజన, మారుమూల ప్రాంతాలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఇందుకు బడ్జెట్‌కు పరిమితులేవని స్పష్టం చేశారు. ఇక అన్ని రకాల ప్రచార మాధ్యమాల్లోనూ ఓటు ప్రాధాన్యం, ఓటు ఆవశ్యకతల గురించి విస్తృత ప్రచారాలే జరుగుతున్నాయి. రాష్ట్ర విభజన నేపథ్యంలో యువత కూడా రాజకీయ నాయకుల వైఖరి, నైజం పట్ల దృష్టి పెట్టారు. ఓటు హక్కును వినియోగించుకోవాలనే దిశగా అడుగులు వేస్తున్నారు. పత్రికలు చదవడం అలవాటు లేకపోయినా.. టీవీ మాధ్యమంలో రాజకీయ ప్రసారాలను మాత్రం గమనిస్తున్నారు. పత్రికలను చదివే యువత గురించి సరైన లెక్కలు లభించకపోయినా.. టీవీ ప్రసారాల్లో యువత వీక్షణ గురించి మాత్రం ఉన్నంతలో లెక్కలు అందుబాటులో ఉన్నాయి. ముఖ్య రాజకీయనాయకుల సభలు, ప్రత్యేక ప్రసంగాల సమయాన ఆయా టీవీల రేటింగ్‌లు పరిశీలిస్తే యువత వీక్షణ చెప్పుకోదగిన స్థాయిలో ఉంటోంది. ఇవన్నీ పరిశీలిస్తే కొత్త ఓటర్ల ప్రభావం ఈ ఎన్నికల్లో స్పష్టం. 1989లో రాజీవ్‌గాంధీ 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించారు. అంతవరకు 21 ఏళ్లకు ఓటు హక్కు ఉండేది. ఇలా అత్యధిక యువతకు ఓటు హక్కు కల్పించాం కదా వారంతా కాంగ్రెస్‌ను ఆదరిస్తారని ఆయన భావించారు. అయితే ఇందుకు భిన్నంగా జరిగింది. కాంగ్రెస్ కేంద్రంలో అధికారాన్ని కోల్పోయింది. రాష్ట్రంలో తెలుగుదేశం అధికారం కోల్పోయింది. 1985లో ఇందిరాగాంధీ హత్యోదంతం సానుభూతితో ముందెన్నడూ లేనంత ఆధిక్యతతో కాంగ్రెస్ వచ్చినా ప్రతిపక్షాలు కలసికట్టుగా 1989 ఎన్నికల్లో




బోఫోర్స్ కుంభకోణాన్ని (రూ. 65 కోట్ల అవినీతి ) ప్రజల్లోకి తీసుకెళ్లడం యువ ఓటర్లు కు ఎక్కింది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీపైనా ఆశ్రితపక్షపాతం, తదితర ఆరోపణలన్నీ వెల్లువెత్తడంతో ఇక్కడా తెలుగుదేశం అధికారం కోల్పోయింది.

ఇదంతా యువ ఓటర్ల ప్రభావమే అని చెప్పలేం కాని వారి తోడ్పాటు ఈ గెలుపు ఓటముల్లో ఉన్నాయన్నది కాదనలేం. అప్పటి పరిస్థితుల కన్నా ఇప్పుడు యువతలో పరిశీలనా శక్తి, అవగాహన, సమాచారమార్పిడిలో వేగం బాగా అభివృద్ధి చెందింది. సామాజిక మాధ్యమాల వల్ల యువతలో సమాచార మార్పిడి భావజాలం వ్యాప్తి శీఘ్రగతిన సాగిపోతోంది. రాజకీయాలపై అవగాహన వీటివల్ల అందరిలో పెరుగుతోంది. ఈ కారణంగానే యువత ఓటరుగా నమోదుకు క్యూ కట్టారు. ఓటు వేయాలని కృతనిశ్చయంతోనూ ఉన్నారు. ఎన్నికల కమిషన్ అధికారులు కూడా కళాశాలలపైనే దృష్టి పెట్టి నమోదు, ఓటు వేయించే దిశగా యువతను సమాయత్తం చేస్తోంది. యువ ఓటర్లు తమ ఓటుతో పాటు తమ వారి ఓట్లు కూడా వేయించే బాధ్యత తీసుకుంటారన్నది కాదనలేం. తమ ఓటుతో పాటు ఇంటిల్లపాది ఓట్లు నమోదయ్యేలా చూడగలరు. వారికా సత్తా ఉంటుంది. అందుకే ఇప్పుడు అన్నీ పార్టీలూ యువ ఓటర్లను ఆకట్టుకోవడానికి ప్రయత్నాలు చేపడుతున్నాయి.

**యువ ఓటర్లకు గాలాలు..**

యువ ఓటర్లను ఆకట్టుకోవడానికి తెలుగుదేశం.. జాబ్ కావాలంటే.. బాబు రావాలి అనే నినాదంతో పాటు ఇంటికో ఉద్యోగం, హైదరాబాద్‌లో నా అభివృద్ధి చూడండి అని ప్రచారం చేస్తూ యువతకు గాలం వేస్తున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తమకు అధికారం ఇస్తే అందరికీ స్కాలర్‌షిప్‌లు, ఉద్యోగ కల్పన , విద్యార్థినులకు డిగ్రీ వరకు ఉచిత విద్య లాంటి తాయిలాలతో యువతను ఆకట్టుకునే యత్నం చేస్తున్నారు. మరో అడుగు ముందుకు వేసి తాను యువకుడ్ని అని , తెలుగుదేశం నేత వృద్ధ నేత అంటూ యువతను తనవైపు తిప్పుకోచూస్తున్నారు. కాంగ్రెస్ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నా.. ఇందులోనూ అనుకూల పవనాలను సృష్టించుకోవాలని చూస్తోంది. సీమాంధ్రలో నాయకులంతా పార్టీని వదలి ఇతర పార్టీలవైపు వెళ్లిపోయారు. ఎప్పుడూ ఏళ్ల తరబడి పాతుకుపోయే నాయకులకే టికెట్ కేటాయించాల్సిన పరిస్థితులుండే కాంగ్రెస్‌లో ఇప్పుడు వెతికనా పట్టుమని డజను మంది నాయకులు కూడా కానరాని స్థితి. దీన్ని ఇప్పుడు యువత వైపు తిప్పి యువతకు పార్టీ అభ్యర్థిత్వం కట్టబెడదాం, కొత్త నాయకత్వం సృష్టిస్తాం అంటూ పోతున్న ప్రాణాన్ని నిలుపుకోవాలని చూస్తోంది. భారతీయ జనతా పార్టీ కి ఇప్పుడో ఆయుధం చిక్కినట్లు కన్పిస్తోంది. యువతలోనూ, మహిళల్లోనూ అభిమానం సంపాదించుకున్న సినీ నటుడు పవన్ కళ్యాణ్ కొద్ది రోజుల క్రితం జనసేన పార్టీని ప్రకటించారు. మోడీ ప్రధాని కావడం తన అభిమతం అని ఆయనకు మద్దతు ప్రకటిస్తానని నేరుగా మోడీని కలసి మద్దతు తెలిపారు. సీమాంధ్రలో పవన్ కళ్యాణ్‌ను ప్రచారంలోకి దించి

వీలైనన్ని స్థానాలు సంపాదించుకోవాలని ఆ పార్టీ లోపాయికారి యత్నాలు ముమ్మరం చేస్తోంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో పోటీ రెండు

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Visakha+Samskruthi+April+2014](http://kinige.com/book/Visakha+Samskruthi+April+2014)**

* * *